## చేనేత కార్మికులకు గాయాలు

మదనపల్లె క్రైమ్, మార్చి 1 ప్రభాతవార్త.

మదనపల్లి మండలం సిటిఎం సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చేనేత కార్మికులు గాయపడ్డారు. వేగంగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లి పట్టణంలోని నీరుగట్టువారిపల్లికి చెందిన చేనేత కార్మికులు వెంకటరమణ, రమేష్‌లు శనివారం గుర్రంకొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ స్వామివారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్న స్కూటర్‌పై తిరిగి మదనపల్లికి వస్తుండగా సిటిఎం వద్ద ఎదురుగా వస్తున్న ఒక కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు గాయాపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సంస్కృతం అధ్యాపకులు నేడు రిపోర్ట్ చేయాలి

మదనపల్లె క్రైమ్ మార్చి 1 ప్రభాతవార్త.

ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియకు సంబంధించి ఆర్డర్లు అందుకున్న సంస్కృతం అధ్యాపకులందరూ సోమవారం విధులకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నుంచి రాయచోటి ప్రభుత్వ బాలికల కళాశాలలో జరిగే మూల్యాంకనకు మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకోవాలన్నారు. పరీక్షల మూల్యాంకన ప్రక్రియను సకాలంలో, పారదర్శకంగా పూర్తి చేసేందుకు అధ్యాపకులు సహకరించాలని కోరారు. ఆర్డర్లు వచ్చిన వారు ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయానికి రిపోర్ట్ చేయాలని ఆయన స్పష్టం చేశారు.

## డీప్ ఫెక్ కుట్రపై పోలీసులకు ఫిర్యాదు

మదనపల్లె క్రైమ్, మార్చి 1 ప్రభాతవార్త.

తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్. నాయుడు ప్రతిష్ఠను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జనసేన నాయకులు రమేష్ బాబు తాలూకా పోలీస్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో సాగుతున్న ఒక క్రిమినల్ కుట్రకు కారకులైన వారిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఆధునిక కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ, ఆయన రూపం మరియు స్వరాన్ని పోలిన నకిలీ వీడియోలు, ఫోటోలను సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేయటం తగదన్నారు. ఈ దుష్ప్రచారం కేవలం వ్యక్తిగత ద్వేషంతో చేసినది కాదని, దీని వెనుక బలమైన రాజకీయ కుట్ర దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

## రైతుకు గాయాలు

మదనపల్లె క్రైమ్, మార్చి 1 ప్రభాతవార్త.

బొలెరో ఢీకొని రైతు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం రాత్రి పుంగనూరు మండలంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. నిమ్మనపల్లి మండలం, జాండ్రబైలుకు చెందిన రైతు విశ్వనాథ నాయుడు సొంత పనిమీద ద్విచక్ర వాహనం లో పుంగనూరు కు వెళ్ళాడు. అక్కడ పని ముగించుకుని రాత్రి సమయంలో స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని వనమల దీన్ని వద్ద బొలెరో ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు బాధితున్ని వెంటనే 108 లో మదనపల్లె ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. పుంగనూరు పోలీసులు విచారణ చేస్తున్నారు.

## గుంతల్లోకి దూసుకెళ్లిన కారు

మదనపల్లె క్రైమ్, మార్చి 1 ప్రభాతవార్త.

కుక్కను తప్పించబోయి కారు రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్ళి దంపతులు గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం కురబలకోట మండలంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె పట్టణం, రెడ్డప్పనాయుడు కాలనీకిచెందిన ఆనందనాయుడు, భవానిదేవి, దంపతులు బి. కొత్తకోట మండలం, చలిమామిడి గ్రామంలో ఉన్న ఆలయానికి వెళ్లారు. పూజల అనంతరం మదనపల్లె కి కారులో బయల్దేరారు. మార్మధ్యంలో కురబలకోట మండలం, చెన్నా మర్రిమెట్ట పై కుక్క కారుకు అడ్డురావడంతో తప్పించబోయే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న గుంతల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను 108 లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## 30 వేల జనసేన సభ్యత్వమే మా లక్ష్యం

తంబళ్లపల్లె మార్చి1. ప్రభాతవార్త :



నియోజకవర్గంలో 30 వేల పార్టీ సభ్యత్వం చేపట్టి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను తంబళ్లపల్లెకు రప్పించడమే లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మై ఫోర్స్ మహేష్ తెలిపారు. ఆదివారం పాత జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో జనసేన సభ్యత్వ నమోదు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మై ఫోర్స్ మహేష్, జనసేన నియోజకవర్గ నాయకుడు సద్దికూటి హరినాథ్‌లను స్థానిక నాయకులు సన్మానించి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ గత దశాబ్దకాలంగా తంబళ్లపల్లెలో జనసేన ఆధ్వర్యంలో ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టానని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త జనసేన క్రియాశీలక పార్టీ సభ్యత్వం చేపట్టాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదులో చొరవ చూపి రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు రాజారెడ్డి, ఎద్దుల నరసింహులు, ఆర్కె,రఘు, సురేష్, విజయ్ కుమార్ రెడ్డి, అరవింద్, రెడ్డప్ప, రెడ్డి ప్రసాద్, కార్తీక్, బిజెపి మండల అధ్యక్షుడు రమణ, మాజీ అధ్యక్షుడు రామస్వామి రెడ్డి,ఆరు మండలాల జనసేన మండల నాయకులు, వీర మహిళలు, జన సైనికులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ.

తంబళ్లపల్లె మార్చి1 ప్రభాతవార్త :



మాదిగల ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో తృణప్రాయంగా అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం తంబళ్లపల్లెలో మాదిగ సోదరులు నిర్వహించారు. క్రాస్ రోడ్ లో అమరవీరుల చిత్రపటాలకు పూజలు నిర్వహించి నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలతో సాధించిన ఎస్సీ వర్గీకరణతో మాదిగ బిడ్డల భవిష్యత్తు వారికి అంకితమని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఎద్దుల గంగాధర్, ఇంచార్జ్ వేట మల్లికార్జునలు కొనియాడారు. అమరవీరుల త్యాగాల్ని మాదిగ సోదరులు ఎలుగెత్తి చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్రేవు రమణ, కదిరిప్ప, రమేష్ స్వామి, ఆటో డ్రైవర్ రమణ, కదిరప్ప, నరసింహులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కోర్టు ఉద్యోగి మృతి

### ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు

సిద్ధవటం మార్చి 1 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో కోర్టు ఉద్యోగి మృతి చెందాడు సిద్ధవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన ఆదివారం సాయంత్రం సిద్ధవటం కోర్టు నందు విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ రావు(47) ద్విచక్ర వాహనంలో బద్వేల్ వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా కారును తప్పించబోయి బద్వేల్ వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ హెయిర్ బస్సు క్రింద పడి మృతి చెందాడు డ్రైవర్ భాషను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు ఘటనా స్థలానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు, ఎస్సై హారిక, ఎస్ఐ సుబ్బరామచంద్ర స్థానిక పోలీసులు చేరుకొని విచారిస్తున్నారు.

## ఆర్టీసిలో లీడర్‌షిప్ క్వాలిటి కలిగి ఉండాలి

### రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :



శిక్షణా తరగతుల్లో పాల్గొన్న నాయకులు

ఆర్టీసిలో ప్రతి ఒక్కరూ లీడర్‌షిప్ క్వాలిటి కలిగి ఉండాలని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాస రావు అన్నారు. పట్టణంలోని ఎన్‌జిఓ హోమ్ నందు ఉమ్మడి చిత్తూరుజిల్లాకు సంబంధించి ఆర్టీసి సిబ్బందికి శిక్షణా తరగతులు రెండవరోజు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంస్థ నందు సిబ్బంది సంక్షేమం కోసం జారీచేసిన సర్క్యులర్లు, జీఓలపై అవగాహనతో పాటు లీడర్‌షిప్ క్వాలిటీస్‌పైన తగు సమాచారం విధినిర్వహణలో ప్రయాణీకులతో ఎలా వ్యవహరించాలో అన్న విషయాలపై వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్, ప్రధాన కార్యదర్శి పివి.రమణారెడ్డిలు మాట్లాడుతూ ఆర్టీసి సిబ్బంది స్నేహభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణా శిబిరంలో ప్రముఖ గుండెవైద్య నిపుణులు శివారెడ్డి హాజరై ఆరోగ్యంపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించిన 19డిపోల నుంచి రాష్ట్ర,జోనల్, జిల్లా నాయకులు హాజరయ్యారు. కడప జోనల్ అధ్యక్షులు పి. వినోద్‌బాబు, కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి. ఈకార్యక్రమంలో నాయకులు చెంచులయ్య, బాబు, మహేశ్వరీ, రత్నంలు పాల్గొన్నారు.

## టిటిడి పవిత్రతను దెబ్బతీసేందుకు వైసిపి కుట్రలు

### టిడిపి సీనియర్ నాయకులు ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

టిటిడి పవిత్రతను దెబ్బతీసేందుకు వైసిపి కుట్రలు పన్నుతోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిటిడి ఛైర్మెన్ నాయుడుపై అసత్య ప్రచారాలు చేసేందుకు వైసిపి పన్నాంగం పొందిందన్నారు. వైసిపి పాలనలో తిరుమల లడ్డూను కల్తీ చేశారని దానినుండి ప్రజల దృష్టి మళ్ళించడానికే ఛైర్మెన్‌పై సోషలమీడియా వేదికగా అసత్య ప్రచారం మొదలు పెట్టారన్నారు. సాంకేతికతను ఉపయోగించి ఛైర్మెన్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే ఇటువంటి దుష్ప్రచారానికి వైసిపి తెర తీసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరుమలలో ఛైర్మెన్ ఆధ్వర్యంలో తిరుమల పవిత్రను కాపాడుతూ హిందూ మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, ఉషారాణి, శివక్రిష్ణ, గణేష్, విద్యాసాగర్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కమిటి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి

### పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :



రాజంపేట పార్లమెంటరీ టిడిపి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివచ్చి విజయవంతం చేయాలంటూ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్లమెంట్ కమిటీలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, సోషల్‌మీడియా ప్రతినిధులు అందరూ కలసి 41మంది సభ్యులు బైపాస్‌రోడ్డులోని రామ్‌తులసి కళ్యాణ మండపంలో నేడు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. కమిటి ప్రమాణ స్వీకారానికి సంబందించి ప్రచార రథం ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిధులుగా మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కిషోర్‌కుమార్‌రెడ్డి, షాజహాన్‌బాషా, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామక్రిష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షులు నాదేళ్ళ అరుణ్‌తేజ్, నాయకులు షోయాప్‌శీన, ఎస్.ఎం.రఫి, సుధాకర్, రవి పాల్గొన్నారు.

## నేడు మదనపల్లెలో డిడిఆర్‌సి సమావేశం

### మదనపల్లెకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి రాక

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెలో సోమవారం మద్యాహ్నం డిడిఆర్‌సి సమావేశం జరగనున్నది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ డిడిఆర్‌సి సమావేశపు వివరాలను వెల్లడించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో తొలిసారిగా జరుగుతున్న డిడిఆర్‌సి సమావేశానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజాసమస్యలపై చర్చించి ప్రజా అవసరాల మేరకు చేపట్టాల్సిన అబివృద్ధి పనులపై చర్చించడం జరుగుతుంది. తొలుత మంత్రి జనార్ధన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ టిడిపి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరై తదనంతరం డిడిఆర్‌సి సమావేశానికి హాజరు కానున్నట్లు తెలిపారు.

## రెవెన్యూలో భూ మార్పులపై సవరణలు

### సబ్‌కలెక్టర్, తహశీల్దార్‌లకు అధికారాలు

మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :

రెవెన్యూ శాఖలో భూ సంబంధిత మార్పులు, సవరణలు, మ్యుటేషన్లు వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారాలు బదిలీ చేశారు. సబ్‌కలెక్టర్ నుంచి తహశీల్దార్‌కు పలు అధికారాలు కేటాయించారు. ముఖ్యంగా సివిల్ కోర్టు, రెవెన్యూ కోర్టు ఉత్తర్వులు మేరకు అవసరమైన మార్పులు చేయడం, భూమి అన్యాక్రాంతం, భూసేకరణ, భూ కేటాయింపు, భూ మార్పిడి ఆధార్ సీడింగ్, ఆర్‌ఓఆర్ డ్యూప్లికేట్ సర్వేనెంబర్లు తొలగింపు సంబంధించి పది అధికారాలు కేటాయించారు. అదే విధంగా సంయుక్త కలెక్టర్ నుంచి సబ్‌కలెక్టర్‌కు కొన్ని అధికారాలు కేటాయించారు. రీసర్వే గ్రామాల్లో ఎల్‌పిఎం సవరణలు, ఆర్‌ఓఆర్ విస్తీర్ణాన్ని సేఫ్‌ఫైల్ విస్తీర్ణంతో సరిచేయడం, ధరఖాస్తుల ఆధారంగా ఎల్‌పిఎంలో సవరణ చేయడం, ధరఖాస్తుల ద్వారా ఎల్‌ఎంలో పట్టాదారున్ని చేర్చడం, మిస్సింగ్‌సర్వేనెంబర్లను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయడం, భూమి స్వభావం-వర్గీకరణ మార్పులు చేయడం, వివాద రిజిస్టర్లు చేర్చడం,తొలగించడం లాంటి అధికారులు కేటాయించారు.

## ఉభయ కవిసార్వభౌముడు 'భూతపురి'

వైవీయూ, మార్చి 1, ప్రభాతవార్త:



తెలుగు, సంస్కృత భాషల్లో పలు రచనలు చేసి ఉభయ కవి సార్వభౌముడుగా కీర్తింపబడినవారు భూతపురి సుబ్రహ్మణ్య శర్మ అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. భూతపురి సుబ్రహ్మణ్య శర్మ మెమోరియల్ ట్రస్టు, అల్లసాని పెద్దన సాహిత్య పీఠం సంయుక్తంగా ఆదివారం ఉదయం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలోని బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో సుబ్రహ్మణ్య శర్మ 89వ జయంతి, 24వ స్మారక పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాయి. కార్యక్రమంలో ముందుగా అతిథులు జ్యోతిప్రకాశనం చేసి, భూతపురి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ భూతపురి సుబ్రహ్మణ్య శర్మ సాహితీకృషి చాలా గొప్పదని, దాదాపు అయిదు దశాబ్దాలపాటు తనదైన విలక్షణతతో సాహితీసేవ చేశారన్నారు. ఆచార్య కె.సర్వోత్తమరావుకు పురస్కారం ఇవ్వడం సముచితమని, ఆయన బహుభాషావేత్త, బహుముఖ ప్రతిభాశాలి అని కొనియాడారు. తన అనుభవాలను తెలుపుతూ బోధన, పర్యవేక్షణ, పాలన అనే సూత్రాలతో తాను ఉద్యోగం చేశానన్నారు. శిష్యులను అభిమానించి, ప్రోత్సహించానన్నారు. అనంతరం నిర్వాహకులు అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు, భూతపురి ఆత్మీయులు పాల్గొన్నారు.

## వసతుల కల్పనలో రాజీ వద్దు : గువ్వల

బోయకొండ(చౌడేపల్లి), మార్చి 1 ప్రభాతవార్త



పరిసరాలను పరిశీలిస్తున్న గువ్వల

శక్తిక్షేత్రం బోయకొండకు తరలివచ్చే యాత్రీకుల మౌళిక వసతుల కల్పనలో రాజీ పడద్దని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. ఆదివారం ఆయన అమ్మవారి దర్శనం చేసుకొన్నారు. అనంతరం కొండపై వున్న పార్కులు, పుష్కరణి, లడ్డుపోటు తదితర ప్రాంతాలను సందర్శించారు. అమ్మవారి క్షేత్రంలో పారిశుద్ధ్యాన్ని పాటించాలన్నారు. భక్తులతో సోదరభావంతో మెలగాలన్నారు. గంగమ్మ ఆదాయం పెంచే దిశగా పనిచేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమన్నారు. అనంతరం ఆయన్ను ఆలయ మర్యాదలతో సత్కరించారు. తేదేపా నాయకులు జన్నే సుబ్రమణ్యం నాయుడు, సోమశేఖర్, పాళెంరెడ్డి, శివ, మణి, గోపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుతదాడిలో దూడ మృతి

చౌడేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త



మృతి చెందిన దూడ

చిరుతదాడిలో దూడ మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధిత రైతు కథనం మేరకు...మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ ముదిరెడ్డిపల్లికి చెందిన గిరికి పశువుల మంద వుంది. యదావిధిగా రైతు ఉప్పరపల్లి అటవీ ప్రాంతానికి పశువులను మేతకోసం తీసుకెళ్ళాడు. ఈక్రమంలో సాయంత్రం దూడ కనిపించకుండా పోయింది. ఇతర రైతుల కలసి అడవిలోకి వెళ్ళారు. అడవిలో పెద్దఒక్కిరి వద్ద అప్పటికే దూడను చిరుత చంపేసిన విషయాన్ని గుర్తించినట్లు గిరి తెలిపాడు. గత మూడు నెలల క్రితం ఇదే ప్రాంతంలో కృష్ణారెడ్డికి చెందిన పాడావును చంపితినేసిందనీ, రెండు, మూడు నెలలకొకసారి పశువులను చిరుత పొట్టన పెట్టుకొంటోందని రైతులు వాపోతున్నారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నామనీ, చిరుత వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని వారు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి చిరుత బారినుంచి పశువులను కాపాడాలని కోరుతున్నారు.

## విచ్చలవిడిగా పేదల బియ్యం అక్రమ రవాణా

ప్రొద్దుటూరు మార్చి 01 ప్రభాతవార్త



పేదలు ఆకలి టీచర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన రేషన్ పథకానికి సూట్లు పొడుస్తూ టిడిపి నాయకులు మాఫియాగా మారి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ ప్రతినెల కోట్ల పైగా వ్యాపారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి నాయకులు అను పేరులో డీలర్లుగా మారి ఒక మాఫియాగా ఏర్పాటు చేసుకొని ప్రతి పేజీ మీద రూ.8 అక్రమంగా ధనార్ధన చేస్తున్నారని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు నాలుగు లక్షల కేజీల బియ్యం సరఫరా అవుతుందని ప్రజలకు ఒక కేజీ .10 చొప్పున కొనుక్కొని రూ.18 దళారులకు విక్రయిస్తున్నారని దానివల్ల కోట్ల రూపాయలు పొందుతున్నారని వివరించారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గంలో అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపి నిర్మూలిస్తానన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హామీలకు విరోధ కాలిచ్చి తన అనుచరులతోనే అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి నేరుగా లబ్ధిదారుల ఖాతాలలో నగదులు జమ చేయడం వల్ల అరికట్టవచ్చని సూచించారు.

## ముద్దల పండగలో పాల్గొన్న ఎంపీ

పులివెందుల, మార్చి 1 , ప్రభాత వార్త :

నియోజకవర్గంలోని వేముల మండలం నారేపల్లి గ్రామంలో నిర్వహించిన ముద్దల పండగ కార్యక్రమంలో వైయస్ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు జరిగిన ఈ వేడుకలో ఎంపీ ప్రజలతో కలిసి పండగ సంబరాల్లో పాల్గొన్నారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి తో పాటు వైసీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ పండుగలు సామాజిక ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వేముల జడ్పిటిసి బైపరెడ్డి, మాజీ జెడ్పిటిసి రాము, మండల కన్వీనర్ సాంబశివరెడ్డి, వరరవీంద్రనాథ్ రెడ్డి, కర్నాటి ఈశ్వర్ రెడ్డి, కర్నాటి శివగంగాధర్ రెడ్డి తదితర నాయకులు హాజరయ్యారు. అలాగే గ్రామానికి చెందిన సుంకి రెడ్డి రామ గంగిరెడ్డి, సుంకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుంకిరెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సుంకి రెడ్డి పవన్ కుమార్ రెడ్డి, దుంపల మురళి, ఓబుల్ రెడ్డి, హరీష్ కుమార్ రెడ్డి తదితరులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే

పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:



బాధితులకు చెప్పిన అందజేస్తున్న ఎమ్మెల్యే

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి కంభం వారి పల్లికి చెందిన శ్రీనివాస్ రెడ్డి కి అనారోగ్యం కారణంగా ఆసుపత్రి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆదివారం నగిరిపల్లిలో పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, వాల్మీకిపురం మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు సీడ్స్ మల్లికార్జున్ రెడ్డి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ సభ్యులు వల్లిగట్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభ పరీక్షలో అగడూరు విద్యార్థి ప్రతిభ


తొండూరు మార్చి 1 ప్రభాతవాస:



మండలం అగడూరు గ్రామానికి చెందిన విద్యార్థి ఆదివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పులివెందులలో నిర్వహించిన చాపాటి గంగిరెడ్డి మెమోరియల్ పులివెందుల డివిజన్ గణిత ప్రతిభా పరీక్షలో తొండూరు మండలం అగడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కె.బద్రీనాథ్ రెడ్డి 10 వ తరగతి గణిత విభాగంలో మంచి ప్రతిభను ప్రదర్శించి కన్సోలేషన్ బహుమతిగా రూ.500/ లు పొందడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.బాబురెడ్డి, గణిత ఉపాధ్యాయులు జి.రాజా, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘా

మైదుకూరు మార్చి 01, ప్రభాతవార్త:



పట్టణ శ్రీకృష్ణ దేవరాయలు నాలుగు రోడ్ల నందు ప్రధానంగా హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం, విజయవాడ, చెన్నై ప్రైవేట్ ట్రావెల్స్ పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మాత్రమే కాకుండా ట్రాన్స్పోర్ట్ కూడా ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా రవాణా జరుగుతూ ఉంటుంది వీటిపై పోలీసులు నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాపై నిఘాలో భాగంగా ప్రైవేట్ ట్రావెల్స్ ఆదివారం ఉదయం వాహనాల తనిఖీ నిర్వహించిన మైదుకూరు పోలీసులు, అంతేకాకుండా వాహన దారులకు గట్టి హెచ్చరిక చేయడమైనది ఏమైనా గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

## మాలల ఆత్మీయ సమావేశం

పీలేరు మార్చి 1 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పీలేరులో మాలల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గుర్రం నారాయణరావు నక్క వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ సమావేశమునకు హైకోర్టు అడ్వకేట్, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ , అఖిలభారత మాల సంఘాల జేఏసీ వైస్ ఛైర్మన్ గుర్రం రామారావు పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది రాజ్యాంగ వ్యతిరేకమని వెంటనే రాజ్యాంగ వ్యతిరేకమైనటువంటి ఎస్సీ వర్గీకరణ జీవోను ఉపసంహరించుకోవాలని లేనియెడల రాష్ట్రంలో ఉన్నటువంటి కోటి మంది మాలలు ఏకమై చంద్రబాబు ప్రభుత్వాన్ని సమాధి చేస్తారని ఆయన హెచ్చరించారు. రాష్ట్రమంతట కూడా పర్యటించి లక్షలాది మందితో మహా గర్జన నిర్వహించి ఎస్సీ వర్గీకరణ రద్దయి ఎంతవరకు కూడా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. చిత్తూరు జిల్లా నుండి అనంతపురం జిల్లా నుండి శ్రీ సత్య సాయి జిల్లా నుండి వేలాదిగా పాల్గొని యొక్క కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది. ముఖ్య నాయకులు పీలేరు మండల అధ్యక్షులు ఎండపల్లి వెంకటరమణ జిల్లా కార్యదర్శి మధ్యలో రమేష్ , రాయలసీమ జనరల్ సెక్రెటరీ చీకటిపల్లి రామాంజనేయులు, పాటూరి దామోదరం, దుబ్బా రమణ, వెంకటేశ్వరమ్మ, రెడ్డమ్మ, మాలతోటి నరేష్, పిల్లి రాజు , దుర్గాప్రసాద్, ఎలీషా బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయం




రాయచోటి మార్చి 1 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కూటమి యొక్క ధ్యేయం అని రాయచోటి మండల అధ్యక్షుడు గండికోట సుధాకర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలను ప్రగతి పథంలో నడిపించడమే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్యమన్నారు. కూటమి సూపర్ సిక్స్ పథకాల వర్తింప చేయడంతో పాటు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సచివాలయం, ఇతర అధికార యంత్రాంగం కృషి చేయాలన్నారు. ఆయన ఈరోజు స్థానిక ప్రజలతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అందించి సూపర్ హిట్ అయ్యిందనీ ప్రజలకు వివరించారు. చెత్త రహిత గ్రామాలుగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.పల్లెలు బాగుంటే మనమంతా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కటి కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన ప్రజలకు వివరించారు. నీటి సమస్యలు డ్రైనేజీల సమస్యలు ఉంటే మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లితే తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే మా దేయం అదే మా వాగ్దానం అన్నారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని ఆయన ప్రజలకు తెలియజేశారు.

## నమ్మి మోసపోయామంటే ఎమ్మెల్యేకు వినతి

పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:



ఎమ్మెల్యేకు వినతి పత్ అందజేస్తున్న బాధితులు

పట్టణం గూడరేవుపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 757/2, 757/3లో 7 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాల కోసం 120 మందికి పైగా కొనుగోలు చేసి 60 మందికి పైగా ఇండ్లు నిర్మించుకున్నామని, మిగతా 60 మంది గుణాతాలు వేసుకున్నామని, వారం క్రితం రెవెన్యూ అధికారులు వాటిని గుర్తించి కొన్ని గుణాతాలు కూల్చారని, కొంతమంది బాధితులు ఆదివారం నగిరిపల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు వినతి పత్రం అందజేశారు. వైసీపీ నాయకుల మాయ మాటలు విని అప్పులు చేసి కొనుగోలు చేశామని మా భూమిని రక్షించి మమ్మల్ని ఆదుకోవాలని విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో, అప్పటి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే రూ.400 కోట్లు విలువచేసే ప్రభుత్వ, డి కే టి భూములు ఆక్రమణలకు గురయ్యాయని, లోకాయుక్తకు ఫిర్యాదు చేశామని, వైసీపీ నాయకుల భూ ఆక్రమణలకు అప్పుడే అడ్డుకున్నామని తెలిపారు. ప్రభుత్వ, డీకేటి భూములు కొనడానికి విక్రయించడానికి వీలులేదని అలాంటి భూములు మీరు ఎలా కొన్నారని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే బాధితులకు హామీ ఇవ్వడంతో బాదితులు వెనుతిరిగారు.

## సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన

పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:



ఉచిత వైద్య పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలుపుల పీలేరులో సర్వైకల్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఆదివారం శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా పౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ పేరిట పీలేరు మండలంలో ఊరురా సర్వైకల్ క్యాన్సర్ అవగాహన మరియు రక్షణ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తలుపుల గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో సంజీవని గ్రామీణ స్త్రీ ఆరోగ్య పరిరక్షణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో తిరుపతిలోని ప్రముఖ మెడిగో హాస్పిటల్ చెందిన గైనకాలజిస్టుల మరియు తదితర వైద్యనిపుణుల సమక్షంలో వైద్యశిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళా గైనకాలజిస్టుల పర్యవేక్షణలో, పాల్గొన్న అందరు మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. మహిళల్లో సంభవించే వివిధ క్యాన్సర్లపై, అలాగే సర్వైకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన ప్రత్యేక శ్రద్ధలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరు మహిళలకి ఉపయోగపడేలా ఇంత మంచి ఉచిత వైద్యశిబిరాలు, అందులోనూ ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు ఉచిత గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయడాన్ని అందరూ మెచ్చుకున్నారు. ఇలాంటి వినూత్నమైన ఆరోగ్యకార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీశ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఈ కార్యక్రమాన్ని ఆర్థిక సహకారం అందిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యాలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మిక సంఘం సమావేశం

యర్రగుంట్ల :మార్చి 1 ప్రభాతవార్త:



స్థానిక విశ్వహిందు పరిషత్ కార్యాలయంలో ఏ.ఐ.టి.యు.సి అనుబంధ ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సంఘం సీనియర్ నాయకుకులు సాకె. రాధాకృష్ణ మాట్లాడుతూ భవననిర్మాణ సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డు పొందిన కార్మికులకు 2010 2019 మధ్య కాలంలో అందిన పరిహారాల మాదిరిగా 1/3/2026 నుండి గుర్తింపు కార్డు కలిగిన కార్మికులకు నాలుగు రకాల పరిహారాలు భవన నిర్మాణ శాఖ కార్మికులకు చేకూరుతాయని అవి కార్మికుల కుమార్తెల వివాహ కానుక 40 వేలు కార్మికుని భార్య లేఖ కార్మికుని కుమార్తెల ప్రసూతి కాన్పులకు 20 వేలు, రెండు కాన్పులకు ఇద్దరు కుమార్తెలకు వర్తించునాన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణశాఖ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకొన్న భక్తులు

**మదనపల్లె, మార్చి 1 ప్రభాతవార్త :**



నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లెకు చెందిన ట్రైలర్ అసోసియేషన్ కార్యదర్శి పార్థసారధి స్వామివారికి చాందీని బండి కట్టి మొక్కు తీర్చుకొన్నారు. ఆదివారం రాత్రి ఆయన కుటుంబ సభ్యులతో మదనపల్లె నుంచి చాందీనిబండిని తరిగొండ నరసింహస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్ళారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా వెలసిన తరిగొండ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. రాయలసీమలోనే కదిరి దేవాలయం తరువాత ప్రసిద్ధి చెందిన తరిగొండ నరసింహస్వామి ఆలయానికి చాందినీ బండి ఏర్పాటు చేయడంతో అధికసంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారికి దీప, దూప నైవేధ్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నుంచి అధిక సంఖ్యలో భక్తాదులు, ట్రైలర్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సింహవాహనంపై ఊరేగిన వెంకటేశ్వరస్వామి

**రామసముద్రం, మార్చి 1 ప్రభాతవార్త :**

మండలంలోని చెంబకూరు గ్రామంలో గట్టుపై వెలసిన శ్రీ గట్టు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామికి పలు రకాల పుష్పాలతో అలంకరించి విద్యుత్ కాంతుల నడుమ పురవీధుల్లో డప్పు, వాయిద్యాల మధ్య భాణసంచా పేల్చుతూ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజు కుటుంబీకులు నిర్వహించడం ఆనవాయితీ, ఇందులో భాగంగానే చెంబకూరు బస్టాండ్ కేంద్రంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



సింహవాహనంపై స్వామివారు

## ఉన్నత స్థాయి ఎదుగుదలకు గణితం కీలకం



**పులివెందుల, మార్చి 1 ప్రభాత వార్త :**

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశలోనే గణిత శాస్త్రంపై పట్టు సాధించడం అత్యంత అవసరమని పులివెందుల అర్బన్ సీఐ సీతారాం రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల అహోబిలాపురం పాఠశాలలో నిర్వహించిన సీజీఆర్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ఈ సందర్భంగా సీఐ సీతారాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతిరోజూ యోగా, వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక ఆటలో ప్రావీణ్యం సాధించాలని, దాని వల్ల ఆత్మవిశ్వాసం పెరిగి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పై స్థాయి చదువులు, అత్యున్నత పదవులు సాధించాలంటే గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యలో రాణిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే ఎవరైనా చెడు వ్యసనాలకు బానిసల వుతున్నా లేదా అనుమా నాస్పద పరిస్థితులు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు ధైర్యంగా సమాచారం అందించాలని తెలిపారు. ఎప్పుడైనా ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. భారీ ఎత్తున విద్యార్థులు పాల్గొని మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను రాశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



**గాలివీడు, మార్చి 1(ప్రభాతవార్త):**

ప్రభుత్వం చేపట్టనున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గోరాన్‌చెరువు, గాలివీడు సరిహద్దులోని పెద్దచెరువు పక్కన రూ.70 లక్షల వ్యయంతో పార్కు నిర్మాణం కొరకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలానికి పబ్లిక్ పార్క్ రావడం మంచిదని పేర్కొన్నారు. గాలివీడు-మదనల్లి రహదారి నుండి పార్కు వరకు వాకింగ్ ట్రక్కును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అలాగే వివిధ గ్రామ పంచాయతీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు హేమకుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, ఫరీద్‌బాషా, భద్రప్పనాయుడు, ప్రభాకర్‌నాయుడు, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌గా కాదు.. 'తెలుగునాడు' కావాలి

**రాయచోటి మార్చి 1 ప్రభాతవార్త**



రాష్ట్రం పేరు ఆంధ్రప్రదేశ్‌గా కాదు తెలుగు నాడు కావాలి, భాషా గౌరవం కోసం రాష్ట్రం పేరును మార్చాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు భాషా ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవాల్సిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇప్పటికీ భాషా ప్రాతిపదికన పూర్తి గుర్తింపు దక్కలేదని పలువురు భాషాభిమానులు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్న విషయం గుర్తించాలన్నారు. దేశంలో తమిళనాడు వంటి రాష్ట్రాలు తమ భాషా గుర్తింపునే రాష్ట్ర నామంగా గర్వంగా ప్రకటించుకుంటున్న సందర్భంలో, కోట్లాది మంది తెలుగు ప్రజల రాష్ట్రం మాత్రం ఇప్పటికీ ప్రాంతీయ సూచనకే పరిమితమవడం దురదృష్టకరమన్నారు. తెలుగు భాష కేవలం మాట్లాడే సాధనం కాదు, ఒక సంస్కృతి-చరిత్ర-నాగరికత అని స్పష్టం చేస్తూ, రాష్ట్రాన్ని అధికారికంగా 'తెలుగునాడు'గా నామకరణం చేయడం ద్వారా భాషా గౌరవం, ప్రజల ఐక్యత మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేరును తెలుగునాడుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు భాష అభిమానులు అందరూ ముక్తకంఠంతో ఈ డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఓబులేసు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వేడుకలు

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 1 ప్రభాతవార్త:**

కాశినాయన మండలం ఇటుకుళ్ళపాడు గ్రామ సమీపంలో వెలసిన ఓబులేసు లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడు కలను ఆలయ ధర్మకర్త చౌడేశ్వరావు ఆధ్వర్యంలో వైభవంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు నిరంతర అన్నదానం చేశామని వారు తెలిపా రు. 450 అడుగుల ఎత్తులో వెలసిన ఈ ఆలయానికి ప్రత్యేక చరిత్ర ఉందన్నారు. ఈ వేట వచ్చిన భక్తులు ఏవైనా కోరికలు కో రుకుంటే వచ్చేట నెరవేరుతాయని ప్రజలు నమ్ముతారు. కోలా టం, చెక్కభజన చింతామణి, నాటకం భక్తులను ఎంతగానో ఆక ట్టుకుంది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు విశ్వనాథ రావు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**బద్వేలు అర్బన్, మార్చి 1, ప్రభాతవార్త**



పట్టణంలోని ఆవరణలో సాయి చైతన్య పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల జ్ఞాపకాలతో, ఉపాధ్యాయుల ఆశీస్సులతో సందడిగా మారింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజివేముల ప్రిన్సిపల్ డా. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, ఆత్మవిశ్వాసంతో చదివి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే పబ్లిక్ పరీక్షలలో అనుసరించాల్సిన మెళకువలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎల్లవేళలా అండగా ఉంటామని, పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన గౌతమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల ఇంచార్జి శివరామిరెడ్డి మాట్లాడుతూ కష్టపడి, ఇష్టపడి చదవడమే విజయానికి మార్గమని పేర్కొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మనసును, శరీరాన్ని ఏకం చేసేది యోగా

**పులివెందుల, మార్చి 1 , ప్రభాత వార్త :**



మనసును, శరీరాన్ని ఏకం చేసే ఉత్తమ సాధనం యోగా అని ఆర్డీవో చిన్నయ్య మరియు యోగ గురువు వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో యోగా ప్రారంభించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ యోగా శారీరక దృఢత్వాన్ని పెంపొందించ డమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట యోగా సాధన చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగ గురువు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా జీవన విధానమని పేర్కొన్నారు. నియమిత సాధనతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్య మవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధకులు వివిధ యోగాసనాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. పలువురు వక్తలు యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్ర మంలో దేవిరెడ్డి రామచంద్ర రెడ్డి, పుల్లారెడ్డి, అన్నపూ ర్ణమ్మ, డాక్టర్ గంగాదేవి, డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుంట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, విశ్రాంత ఉద్యోగుల జేఏసీ ఏర్పాటు



**పులివెందుల, మార్చి 1 , ప్రభాతవార్త :**

పులివెందులలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు విశ్రాంత ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కార లక్ష్యాలతో సంయుక్త కార్యచరణ సమితి (జేఏసీ) నూతన కార్యవర్గాన్ని ఆది వారం పులివెందులలోని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులు హాజరై, సంఘాల ఐక్యతతో ముందుకు సాగాలని తీర్మానించారు. జేఏసీ చైర్మన్‌గా ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథరె డ్డి నియమితులయ్యారు. కోచైర్మన్లుగా డి.వి. కొండారెడ్డి, జి. మల్లేష్ (ఎస్‌టియు), ఏ. శ్రీనివాసులు (గ్రామ వార్డు సచివాలయం), ఏ. రాజేంద్ర (పంచాయతీరాజ్) ఎంపికయ్యారు. కన్వీనర్‌గా బి. అమర్నాథరెడ్డి (పీఆర్‌టియు) బాధ్యతలు స్వీకరించగా, ఆర్గనైజేషన్ సెక్రటరీగా శివశంకరరావు (ఏపీ ఏవో ఆఫీస్, పులివెందుల) నియమితులయ్యారు. కోకన్వీనర్లుగా సి.ఎం. శ్రీకాంత్ రెడ్డి (పీయూటియు), శ్రీ రామాంజనేయులు (రెవెన్యూ), పి. గంగయ్య (జీఎస్డబ్ల్యూఎస్), వైజె సుగుణాకర్ ఎంపికయ్యారు. ట్రెజరర్‌గా డాక్టర్ వై. రామగంగాధరరెడ్డి యాదవ్ (ఏపీఎన్జీవో ట్రెజరర్) బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగాఎస్. నాగసుబ్బరాయుడు (రెవెన్యూ), డి. సుధీర్ కుమార్ రెడ్డి(జీఎస్డబ్ల్యూఎస్), జి. సురేంద్రనాథ్ (ఆర్ఐ), ఎస్. సోమశేఖర్ (జీఎస్డబ్ల్యూ ఎస్), కె. శరణాత్ (జీఎస్డబ్ల్యూఎస్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం చేస్తామని, ప్రభుత్వానికి సమగ్ర వినతిపత్రం సమర్పించను న్నట్లు తెలిపారు. సంఘాల మధ్య సమన్వయం పెంపొందించి హక్కుల సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీచైతన్యలో ప్రేరణాత్మక ఉపన్యాసం

**వేంపల్లె:మార్చి 01(ప్రభాత వార్త )**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ప్రేరణాత్మక వక్త డీజీ రామ్మూర్తి హజరై విధ్యార్థులకు అమూల్యమైన సలహాలు సూచనలు చేశారు. పదోతరగతి పరీక్షలు భవిష్యత్ కీ పునాది వంటిదని తెలిపారు. సమయపాలన, క్రమశిక్షణ, దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం తోడుంటే విజయాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. అనంతరం విధ్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అలాగే కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యం అనేదే ఏది లేదన్నారు. పది పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. పాఠశాలకు తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సింహ వాహనంపె స్వామివారు

**బద్వేలు అర్బన్ ,మార్చి 1, ప్రభాతవార్త :**



బద్వేలు మున్సిపాలిటీ పరిధి అనంత రాజపురం(లక్ష్మిపాళెం)లో వెసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాదాయ శాఖ ఈవో ఎస్ రామ లింగారెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ చాటకొండు సత్య సంజీవ్‌కుమార్, గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆదివారం సింహ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే స్వామివారు మాఢవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి అడుగడుగునా నీరు వారు పోసి కాయకర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. వార్షిక బ్రహోత్సవాలలో బాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ శ్రావణ్ వివిధ రకాల ప్రత్యేక హోమాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి వివిద రకాల ప్రత్యేక పుష్పాలతో చేపట్టిన ప్రత్యేక అలంకారంపలువురు భక్తులను ఆకట్టుకునేలా నిలిచాయి. లక్ష్మిపాళెంలో గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను చేపట్టడం వలన , బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా స్థాయిలో అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కోర్కెలను నెరవేర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. భక్తులు కామసముద్రం అప్పలాచార్యులు కుటుంబం వారు స్వామివారికి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బీనా, మెంటా ప్రసన్న కిరణ్ కమార్, మాకం ప్రసన్న కిశోర్ కుమార్, భూ పాళం రాఘవేంద్ర, నల్లివీరమ్మ, సంపత్తి వెంకట సుబ్బయ్య, అనగొంది ఓబులేసు, మజ్జారి లక్ష్మమ్మ , ఒంటే చిన్నపీరయ్య, నాగయ్య గారి సిద్దమ్మ, గణేష్, ఆలయ సిబ్బంది కొండయ్య, సాంబయ్యలతో పాటు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు అవకాశం

**వేంపల్లె:మార్చి 01(ప్రభాత వార్త )**

పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టం ఒక వరమని, దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేదింటి పిల్లలకు కేటాయించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్య, ప్రాథమిక హక్కు అని, కార్పొరేట్ విద్య కేవలం సంపన్నులకే కాదని, పేద విద్యార్థులకు కూడా దక్కాలనే ఆశయంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 202627 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి ప్రవేశాలకు అవకాశం కల్పించిందన్నారు. అర్హత కలిగిన వారికి ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకు ఉచిత విద్య అభ్యసించవచ్చన్నారు. ఒకసారి ప్రవేశం పొందిన వారు పైతరగతులకు వెళ్తారన్నారు. అలాగే విద్యాహక్కు చట్టం వినియోగించేందుకు అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంతు సుమన్, ఎర్రబోయిన రవి, శివకృష్ణ, పుష్పలత పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి

**వేంపల్లి :మార్చి01(ప్రభాత వార్త )**

రాబోయే 10వ తరగతి పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలని , అద్భుత ఫలితాలు సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ఓ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు దిశా నిర్దేశం చేశారు. జీవితానికి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకు అనుగుణంగా ప్రణాళిక తయారు చేసుకుని శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆయన అన్నారు. ప్రతి మనిషిలో ఒక ప్రత్యేకత ఉంటుందని , దాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా ఆ రంగంలో కృషి చేస్తే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవచ్చని ఆయన అన్నారు. కరస్పాండెంట్ రమణారెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఒక స్థాయికి చేరుకున్న తర్వాత తన మూలాలను మర్చిపోకూడదని సమాజానికి తిరిగి ఇవ్వాలని అన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు గుజ్జుల కృష్ణారెడ్డి పరీక్షల్లో పాటించాల్సిన మెలకువలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.




## తిరునాళ్ల మహోత్సవంకు ఆహ్వానం

**రామసముద్రం మార్చి 1 ప్రభాతవార్త**

మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ నరసాపురం గ్రామంలో కొలువైన శ్రీ ముక్కంటేశ్వర స్వామి వారి తిరుణాళ్లకు ఈ నెల మూడవ తేదీమంగళ వారం, బుధవారం, గురువారం నుంచి పాల్గుణ మాసం బహుళచవితి మార్చి 5 వతేదీ వరకు వసంతోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నరసాపురం గ్రామ పెద్దలు, గ్రామ స్థులు తెలియజేశారు. నరసాపురం గ్రామం మొత్తం విద్యుత్ దీపాలంకరణ, పచ్చని తోరణాలతో ముస్తాబు చేశారు. మండలంలోనే ప్రసిద్ధి గాంచిన నరసాపురం శ్రీముక్కంటేశ్వర తిరుణాళు గ్రామస్థులు మాట్లాడుతూ మూడు రోజులు పాటి జరిగే శ్రీ ముక్కంటేశ్వర స్వామి మార్చి 3న స్వామివారికి జరిగే కళ్యానోత్సవం ప్రధాన ఆకర్షణలని అనంతరం స్వామివారికి రథోత్సవం వసంతోత్సవం, గ్రామోత్సవం నిర్వహించి స్వామి వారి తిరునాళ్ళు ముగింపు అవుతుందని కావున ప్రతి ఒక్కరూ విచ్చేసి స్వామిని దర్శించి తరించవలసిందిగా కోరుకుంటున్న. ఆలయం వద్ద ప్రతి రోజు రాత్రి అన్న దానం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**కలసపాడు, మార్చి 1 ప్రభాతవార్త:**

విద్య, వైద్య రంగాల అభివృద్దే లక్ష్యంగా డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఆప్కాస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్)జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం కలసపాడులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు డాక్టర్ ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి వివిధ రంగాలలో రాణిస్తున్నామన్నారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పాస్ అవ్వాలన్నారు. చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించు కోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. మీ జీవితాలను మీరే మలుచుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎం.వి.రమణ, తెలుగు ఉపాధ్యాయుడు గఫార్, ఎస్టియు నాయకులు టి.ప్రసాద్, ఎస్.వి.సత్యనారాయణ, కె.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం



ర్యాలీ లో మాట్లాడుతున్న వెంకటేష్

**పీలేరు మార్చి 01 ప్రభాతవార్త:**

మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేల రాలిన మాదిగ అమరవీరులకు మార్చి ఒకటో తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగానే పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పీలేరు పట్టణంలో మార్కెట్ యార్డ్ నుండి క్రాస్ రోడ్ వరకు అమరవీరుల చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి పూలమాలలు వేసి మైనపు వత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, బండ్ల వంక పాలెం వెంకటరమణ, ఎంఎస్పి మండలం అధ్యక్షులు ఇంగ్లే బా లసుబ్రమణ్యం, ఎంఆర్పిఎస్ కలకడ మండల అధ్యక్షులు వంగిమల్ల హరినాథ, కె.వి పల్లి మండల అధ్యక్షులు సంధి పోగుల రాము, కలికిరి మండలం ఇన్చార్జి మంద అంజి, మహిళా నాయకురాలు అరిగల పద్మ, గంగరాజు, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు మచ్చ వెంకటేష్, ఎంఆర్పిఎస్ నాయకులు నరసింహ, రాము, లక్ష్మణ్ హరీష్, పవన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి కృష్ణంపల్లె ఉరుసు ఉత్సవాలు

**దువ్వూరు, మార్చి 01, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామంలో వెలసి ఉన్న శ్రీ జమాల్ వల్లి 143వ రోజు ఉత్సవాలు ఈనెల 3వ తేదీ నుంచి 3రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉరుసు ఉత్సవాలలో భాగంగా 3వ తేదీ గంధం, 4వ తేదీ ఉరుసు, 5వ తేదీ జియారత్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కృష్ణంపల్లె గ్రామంలో వెళుతున్న శ్రీ జమాల్ వల్లి స్వామి ఎన్నో ఏళ్లుగా భక్తుల కోరికలు తీరుస్తుంటారనే నమ్మకం ఉంది. ఆయన పేరుతో ఆ గ్రామంలో ఎక్కువ మంది జమలయ్య, జమాల్, జమాల్ వల్లి అంటూ పేర్లను ఉంచుకున్నారు. దాంతో ప్రతి సంవత్సరం ఏ ఉరుసు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. 3వ తేదీ గంధం, 4వ తేదీన ఉరుసు ఉత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దులకు వరుసగా 30వేలు, 20వేలు, 10వేలు, 5వేలు బహుమతులు అందజేస్తారు. అలాగే వెంకటేశ్వర నాట్యమండలి వారిచే సత్య హరిచంద్ర నాటకం కూడా ప్రదర్శిస్తున్నారు. 5వ తేదీన జియారత్ కార్యక్రమం ఉంటుందన్నారు. ఉరుసు సందర్భంగా 3, 4వ తేదీలలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తల్లి పురిటి పిల్లల సేవలు

**సుండుపల్లె, మార్చి 01,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సుండుపల్లె గ్రామం పెద్ద మాదిగ పల్లెకు చెందిన అంజనమ్మ 2 నెలల చిన్న బిడ్డ ఊపిరితిత్తులో నెమ్ము ఎక్కువ అయి ఊపిరి తీసుకోవటానికి ఇబ్బంది పడుతూ సుండుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకు వచ్చారని బిడ్డకు అత్యవసర వైద్యం అందించి కడప రిమ్స్ కు పంపించామని డాక్టర్ దిలీప్ మరియు డాక్టర్ ఫర్హా ఖానుమ్ తెలియజేసారు. రిమ్స్ డాక్టర్స్ బిడ్డ ను 8 రోజులు ఐసీయూ లో వైద్యం అందించి బిడ్డను కాపాడినట్లు తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారని వారు తెలియజేసారు. కడప జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ కె. నాగరాజు సుండుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో అందిస్తున్న మెరుగైన తల్లి పురిటిపిల్లల సేవలు మండల ప్రజలు వినియోగించుకోవాలి అని కోరారు.

